# కాకి - నెమలి

 



ఒక అడవిలో నెమళ్ళు గుంపుగా ఉండేవి. అదే అడవిలో కాకుల గుంపు కూడా ఉండేది. ఒక రోజు నెమళ్ళు అన్నీ తమ తమ పింఛాలు పురి విప్పుకుని ఆనందంతో ఉండగా, కాకుల గుంపులో ఒక కాకి వాటిని చూసి అసూయతో "నాకు కూడ ఇలా పింఛాలు ఉంటే బాగుండు కదా" అని బాగా ముచ్చటపడి ఊడిపడిపోయిన నెమలి ఈకలు ఏరి తెచ్చుకుని తన తోకకి అంటించుకుని , కులుకుతూ తిరగటం మొదలు పెట్టింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఇలా రోజు కొన్ని ఈకలు తెచ్చుకుని "నేనే గొప్ప, నేనే గొప్ప" అని అనటం మొదలు పెట్టింది. కొద్ది రోజులు అయ్యేటప్పటికి నెమళ్ళు, ఈ సంగతి కనిపెట్టి దాని ఉన్న నాలుగు ఈకలు కూడ చక్కా ఊడపీకేసి తరిమి కొట్టాయి.

ఈకలు అన్నీ ఊడిపోగానే దెబ్బకి కాకి రూపం మారిపోయింది, అందువల్ల మిగిలిన కాకులు కూడ తమ గుంపులోనుంచి ఈ కాకిని వెళ్ళగొట్టాయి. ఎందులోను చేరలేక కాకి పిచారిస్తూ కూర్చుంది

## మరి ఈ కథలో నీతి ఏమిటి పిల్లలూ ?

## తనకు లేని వేషములు వేయకూడదు. వేరే వాళ్ళని చూసి, వాళ్ళకి ఉన్నాయి అని మనము వాతలు పెట్టుకోకూడదు.

Keywords: Nemali Kaki Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, Nemali, Kaki, Peacock, Raven

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com